

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 8 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 17


# దంచి కొట్టిన వర్షం

జలమయమైన కాలనీలు

అండర్ బ్రిడ్జి వద్దకు చేరిన భారీ వర్షపు నీరు


వరద నీటిలో చిక్కున్న ఆర్టీసి బస్సులు

ప్రయాణికులను సురక్షితంగా చేర్చిన ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షకూర్,

డి వాటరింగ్ చేపట్టిన బల్దియా డిఆర్ఎఫ్ శానిటేషన్ బృందాలు



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 07:** గ్రేటర్ వరంగల్ పరిధిలో ఆదివారం వర్షం దంచి కొట్టింది. వరంగల్, ఖిలా వరంగల్ పరిధిలో భారీ వర్షపాతం నమోదు అయింది. దంచి కొట్టిన వర్షంతో నగర పరిధిలో పలు కాలనీలు జలమయ్యాయి మిగతా 8లో..



# కడుపు కోత

ప్రసవానికి వెళ్తే ఆపరేషన్....

ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆసుపత్రుల తీరు

ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలో నానాటికి సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గుతోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కాసుల కు కక్కుర్తితో కొంత మంది ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులు సాధారణ ప్రసవాలకు అవకాశం ఉన్నా ఆపరేషన్లు చేస్తున్నారని తెలుస్తుంది. ప్రైవేట్ , ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు విరద్ధంగా కనిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం తప్పని సరిగా సాధారణ ప్రసవాలే నిర్వహించాలని ఆదేశించినా పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ఉమ్మడి మిగతా 2లో..



## యూరియా పై రైతుకు ఎస్పీ భరోసా

సెలవులో సైతం రైతులకు యూరియా పంపిణీ

యూరియా సరఫరా సరళిని పరిశీలన

2 లో

## సంపూర్ణ చంద్ర గ్రహణం నేపథ్యంలో దేవాలయాలు మూసివేత








## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




2 లో




# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది



హనుమకొండ, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్ సూర్య: ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం రాఘవేంద్ర కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీచర్ లతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి రాజీ పడకుండా పని చేస్తానన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత విజయానికి కాకుండా విద్యార్థుల సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లు ఏకమై సంస్థగా తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య, ఐ ఎన్ టి యు సి కూర వెంకట్, టీజీఎస్పిటియు ఫౌండర్ ముజీబ్ ఖాన్, ప్రెసిడెంట్ ఫర్జానా తాసీమ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### సంపూర్ణ చంద్ర గ్రహణం నేపథ్యంలో

## దేవాలయాలు మూసివేత

హనుమకొండ, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్: సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగాదేవాలయాలు (ద్వారబంధనం చేసి) మూసి వేశారు. తిరిగి సెప్టెంబర్ 8న సోమవారం రోజున సంప్రోక్షణాది పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు అర్జిత సేవలు, దర్శనానికి అనుమతించడం జరగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

### రైతులకు కూపన్ల ప్రకారం యూరియా పంపిణీ చేసిన ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్



నెల్లికుదురు సెప్టెంబర్7మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలోని పిఎసిఎస్ లోరైతులకు ఇచ్చిన కూపన్ల ప్రకారంయూరియా పంపిణిలోతొక్కిసలాటజరగకుండా యూ రియా పంపిణీలోఆదివారం జిల్లాఎస్పిసుధీర్ రామ్నాథ్ కేకన్ స్వయంగా దగ్గరుండి రైతులకు యూరియా పంపిణి లో సహకారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూరైతులకు కూపన్లప్ర కారం రైతులందరికీ యూరియాబస్తాలు అందుతాయని తోక్కిసలాట చేసుకో వద్దని కొద్దిగా ఓపికతో యూరియా బస్తాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోడి ఏ ఓ విజయనిర్మల, ప్రత్యేక అధికారిమరియన్న, తహసిల్దార్ చందానరేష్,సిఐ,ఎస్సై,చైర్మన్, సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# కడుపు కోత



మొదటి పేజీ తరువాయి..

జిల్లాలోని ప్రైవేట్ ఆసుప్రతుల్లో మూడు వంతులకు పైగా సిజేరియన్లు జరుగుతుండగా ఆ ప్రభావం తల్లి ఆరోగ్యం పై పడుతుంది. అలాగే ప్రభుత్వ ఆసుప్రతుల్లోనూ సాధారణ ప్రసవాలు ఆశించిన స్థాయిలో జరగడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## ధనార్జనే ధ్యేయంగా ....

ధనార్జనే ధ్యేయంగా కొన్ని ప్రైవేట్ ఆసుప్రతులు ప్రవరిస్తున్నాయని వివిధ రాజకీయ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ ఆసుప్రతుల్లో జరిగే ప్రసవాల్లో అత్యధికం ఆపరేషన్లే ఉండడం ఆరోపణలకు తావిస్తోంది. గర్భంలో పిండం అడ్డం తిరిగిందని, శిశువు ఉమ్మ నీరు మింగిందనే కారణాలు చెబుతూ సిజేరియన్లు చేస్తున్నారని వారు తెలిపారు. గర్భిణులకు ప్రసవ సమయాన బీపిలో హెచ్చు తగ్గుల కారణంగాఎదురయ్యే సమస్యలతోనూ ఆపరేషన్ కే మొగ్గు చూపుతున్నారు. సాధారణ కాన్పుతో పెద్దగా ప్రయోజనం ఉండదనే దురద్దేశంతో సిజేరియన్ల వైపే మొగ్గు చూపి డబ్బులు దండుకుంటున్నట్లు సమాచారం. సిజేరియన్ కు సాధారణ ఆసుపత్రిల్లో సుమారు 50 వేలకు పైగా వసూలు చేస్తుండగా కార్పొరేట్ ఆసుప్రతుల్లో ఇంచు మించు సుమారు లక్ష కు పైగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. దీనికి తోడు కొందరు తల్లిదండ్రులు బిడ్డ కు జన్మనిచ్చేందుకు మంచి ముహూర్తం చేడడాన్ని ఆసరాగా చేసుకొని సిజేరియన్లు చేస్తున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్ చేయాలనే నిబంధన ఉన్నా ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కుతుండడంతో ఆటు తల్లి, ఇటు బిడ్డ ఆరోగ్యం పైనా ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వ ఆసుప్రతుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా ఉమ్మడి జిల్లాలో ఆదిశగా తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ కిట్ ప్రవేశ పెట్టడంతో ప్రభుత్వ ఆసుప్రతుల్లో ప్రసవాలు గణనీయంగా పెరిగాయి. కానీ కొంత కాలంగా ఆ సంఖ్య తగ్గుతుండడం ... జరుగుతున్న డెలవరీ ల్లోనూ ఆశించిన స్థాయిలో సాధారణ ప్రసవాలు ఉండడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

# యూరియా పై రైతుకు ఎస్పీ భరోసా

### సెలవులో సైతం రైతులకు యూరియా పంపిణీ

### యూరియా సరఫరా సరళిని పరిశీలన



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7,మేజర్ న్యూస్ (సూర్య): యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతులకు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ భరోసా కల్పిస్తూ పర్యవేక్షించారు. మహబూబాబాద్ జిల్లాలో వేగంగా పారదర్శకంగా కొనసాగుతున్న యూరియా సరఫరా సరళిని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలించారు.ఆదివారం సెలవు దినం అయినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న సొసైటీ ల ద్వారా జిల్లా యంత్రాంగం వ్యవసాయ పోలీస్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పక్కా ప్రణాళికతో యూరియా సరఫరా చేస్తున్నారు. యూరియా పంపిణి సరళని జిల్లాలో ఎస్పి రామ్నాథ్ కేకన్ పగలనకా.. రాత్రనకా మండలాలు పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని శనిగపురం, నరసింహుల పేట నెల్లికుదురు ఎర్రబెల్లి గూడెం, కురవి,మరిపెడ, నేరడ , ఇనుగుర్తి,డోర్నకల్,బయ్యారం గార్ల,గూడూరు మహబూబాబాద్ జిల్లా కేంద్రాలలో గల సొసైటీ కేంద్రాలను స్వయంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ రంగం లోకి దిగి వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి మరియన్న, సంబంధిత సిబ్బందితో కలిసి పరిశీలించారు .యూరియా పంపిణీ (అమ్మకాలను) స్వయంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిణి విజయ నిర్మల మాట్లాడారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ సహకార ఆగ్రోస్ ప్రైవేట్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పారదర్శకంగా అమ్మకాలను కొనసాగించుటకు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని విభాగాల సిబ్బందితో ముందుకు సాగుతున్నామని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల ఆదివారం అన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా యంత్రాంగం ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం ప్రత్యేక ప్రణాళిక,కార్యచరణ ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు.ఆదివారం ఉదయం నుండే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులు తహసిల్దారులు వ్యవసాయ శాఖ అధికారులు ఎంపీడీవోలు అన్ని విభాగాల సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాల వద్ద విధులలో ఉండి సరఫరా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం కేంద్రాల లో ఉన్న యూరియా నిలువ వివరాలు ప్రతి ఒక రైతుకు సమాచారం అందిస్తూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మరిపెడ, నరసింహుల పేట రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, జయచంద్ర, వ్యవసాయ రెవెన్యూ సంబంధిత సిబ్బంది,పెద్ద వంగర, డోర్నకల్ మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, కురవి ఏఓ నరసింహారావు ,ఎస్సై గుండ్రాతి సతీష్ గూడూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,గార్ల మండల ప్రాథమిక సహకార సొసైటీలో ప్రత్యేక అధికారి హరిప్రసాద్, తాహసిల్దార్ శారదబయ్యారం మండలప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాహసిల్దార్ నాగరాజు,ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైంది



### ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం

### గ్రామగ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని, బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని దేశం కోసం, ధర్మం కోసం నిలబడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బూత్ స్థాయి నుండి ప్రతీ కార్యకర్త గడపగడపకు వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనను ప్రజలకు తెలియజేయాలని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీటీసీ ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎంపీటీసీ ఎన్నికల మండల ప్రభరి బిజెపి సీనియర్ నాయకులు జలగం రంజిత్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండేటి శ్రీధర్ మాట్లాడుతు రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యశాల నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలు పెట్టిన విజయం బిజెపిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు కొండేటి అనిత, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, ఎంపీటీసీ ఎన్నికల మండల కో కన్వీనర్ మైస రాము, ప్రభారీలు పెద్దూరి రాజకుమార్, బోయినపల్లి దేవేందర్ రావు,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, ఇల్లంద ఒకటవ ఎంపీటీసీ కన్వీనర్ నాంపల్లి యాకయ్య, రెండవ ఎంపీటీసీ స్థానానికే కన్వీనర్ చీపురు వెంకటస్వామి శక్తి కేంద్రం ఇన్చార్జి సట్ల అనిల్ బూత్ అధ్యక్షులు, గ్రామంలోని సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామంలో పత్తి పంట ధ్వంసం

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత రైతు

గణపురం,రూరల్ సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తోట సమ్మయ్య ,రాణి దంపతులకు సంబంధించిన ధర్మారావుపేట శివారు 685 సర్వేనెంబర్ లోని రెండు ఎకరాల





20 గుంటల భూమిలో వేసిన పత్తి పంటను కొందరు వ్యక్తులు కొడవళ్లతో కోసి ధ్వంసం చేశారు. పత్తి పంట మొత్తం పనికిరాకుండా కోయడంతో బాధిత రైతు సమ్మయ్య ఆదివారం గణపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమ పేరున ఉన్న భూమిపై కొందరు కావాలనే ఉద్దేశపూర్వకంగా తమ పంటను కోయడం జరిగిందని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకున్నారు.



## చంద్రగ్రహణం సందర్భంగా కోటగుళ్ల ఆలయానికి ద్వారా బంధనం



గణపురం,రూరల్ సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్: రాహు గ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కోటగుళ్ళ ఆలయాన్ని ద్వారా బంధనం చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు సూచనలతో ఆదివారం కుంభరాశిలో పూర్వాభాద్ర నక్షత్రం రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భం గా ఆలయం మూసివేశారు. గ్రహణ సమయం రాత్రి 9:57 కు ప్రారంభమై మధ్యకాలం రాత్రి 11:32 మోక్షకాలం రాత్రి 1: 27 మొత్తం పుణ్యకాలం 3 10 కాగా తెల్లవారితే సోమవారం పూర్తి సంప్రోక్షణ అనంతరం తిరిగి ఆలయాన్ని తెరవడం జరుగుతుందని యధావిధిగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జగన్ రెడ్డికి సన్మానం




గణపురం,రూరల్ సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్తాయి ఉత్తమ అవార్డుకు ఎంపికై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ డిఇఓ రాజేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సుంకరి జగన్ రెడ్డి ని ఆదివారం ఫ్రొబెల్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యార్థులకు 20 సంవత్సరాలుగా విద్యా సేవలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతు విద్యార్థులను ఉన్నత శిఖిరాలకు చేర్చుటలో తన వైవిద్యమైన భోధన లో అనేక మంది డాక్టర్లుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ ప్రిన్సిపాల్ పబ్బ శివ శంకర్ గౌడ్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వాలీబాల్ ఆటలో ఆణిముత్యం
# క్రీడాకారులు అందరికీ ఆదర్శం

**మారుమూల ఏజెన్సీ గ్రామంలో పుట్టి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి**

**చల్వాయి గ్రామానికి వన్నెతెచ్చిన అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కోసర కృష్ణ ప్రసాద్**

**భారత ప్రభుత్వం తరపున మొట్టమొదటిసారిగా డిఆర్డిఓ సన్మానం**

**అభినందనలు తెలిపిన ములుగు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పైడాకుల అశోక్**






ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 7 (మేజర్ న్యూస్) : ప్రతిభతో అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి అహర్నిశలు శ్రమించి అంతిమంగా అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవడం వెనుక ఆయన పడ్డ కష్టం అద్వితీయం.. అమోఘం. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరోవైపు వాలీబాల్ ఆటపై మక్కువతో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకోవడం గర్వించదగ్గ విషయం. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని గిరిజన గ్రామమైన చల్వాయి గ్రామంలో పుట్టిన కోసర కృష్ణ ప్రసాద్ వాలీబాల్ క్రీడలో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడంతోపాటు మొట్టమొదటిసారిగా భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా డిఆర్డిఓ భవనంలో జరిగిన సెలబ్రేషన్ లో కోసర కృష్ణ ప్రసాద్ ను సన్మానించడం గర్వించదగ్గ విషయం. వివరాల్లోకి వెళ్లితే వాలీబాల్ ఆటపై మక్కువతో 2014లో ప్రారంభమైన కృష్ణ ప్రసాద్ ప్రస్థానం అంచలంచలుగా ఎదుగుతూ వస్తుంది. 2017లో సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్షిప్ చీఫ్ కోచ్ గా వ్యవహరించడంతోపాటు దేశవ్యాప్తంగా రాజస్థాన్, భువనేశ్వర్, ఒడిశా, చెన్నై, కేరళ, బెంగళూరు వంటి రాష్ట్రాలకు హెడ్ కోచ్ గా, చీఫ్ కోచ్ గా వ్యవహరించారు. 2022లో యూత్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్షిప్ ఇండియన్ టీం సెలక్షన్ కమిటీ సభ్యునిగా వ్యవ హరించారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ ఛాంపియన్షిప్ కోచ్ గా వ్యవహరించారు. 2024 వరకు పని చేసిన ఆయన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కిం



చుకోవడంతో చల్వాయి గ్రామంలో సంబరాలు జ రుపుకుంటున్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామంలో జన్మించి తమ గ్రామానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యా తులు రావడానికి కృషి చేసిన కృష్ణ ప్రసాద్ ను గ్రామస్తులు కొనియాడుతున్నారు. కాగా గడిచిన 17 సంవత్సరాలలో ఆల్ ఇండియా లెవెల్ లో 17 గోల్ మెడల్స్, 12 సిల్వర్ మెడల్స్ సాధించడం కృష్ణ ప్రసాద్ క్రీడా నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనం.



వాలీబాల్ అంతర్జాతీయ టోర్నీలో భాగంగా మహిళల భారత జట్టుకు చీప్ కోచ్గా వ్యవహరించి తన క్రీడా నైపుణ్యంతో ఎంతోమంది క్రీడాకారులకు కృష్ణ ప్రసాద్ స్ఫూర్తిగా నిలిచారు. కాగా ప్రస్తుతం తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ హెడ్ కోచ్ గా ఉండటంతో పాటు ట్రెజరర్ గా పనిచేస్తున్నా డు. ఇండియన్ టీం సెలక్షన్ కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న కృష్ణ ప్రసాద్ ను ములుగు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు



పైడాకుల అశోక్, అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు యాలం ఆదినారాయణ, మేకల కృష్ణ, అజ్మీర రాజు, నర్రా రఘువీర్, గుండెబోయిన అనిల్ కుమార్ యాదవ్, కోసర వేణుగోపాల్ లు అభినందించారు. కాగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ములుగు జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన కోసర కృష్ణ ప్రసాద్ ను తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపుతో సత్కారం ఇవ్వాలని ములుగు జిల్లా ప్రజలకు కోరుతున్నారు.

# మర్డర్ కేసు నిందితుడు అరెస్ట్

**- కొత్త పరిచయాలతో తస్మాత్ జాగ్రత్త**

**- ఆపద సమయంలో 100కు డయల్ చేయాలి**

**- తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్**

మరిపెడ,సెప్టెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య): పురుషోత్తమయ గూడెంలో మహిళ హత్యకు సంబంధించిన కేసును మరిపెడ పోలీసులు వారం రోజుల్లోనే చేధించారు. డబ్బు,నగల కోసం నిందితుడు మహిళను దారుణంగా హతమార్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం మరిపెడ పోలీస్ స్టేషన్లో తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి చెందిన బంటు వెంకటమ్మ (55) కూలీ మేస్త్రిగా జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆమెకు తాపీ మేస్త్రీగా పనిచేస్తున్న సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన సాగర్ల వీరన్నతో పరిచయం ఏర్పడింది.ఈ పరిచయంతోనే వీరన్నకు వెంకటమ్మ అప్పుడప్పుడు డబ్బు సహాయం అందించేది.కాగా ఆగస్టు 31వ తేదీన డబ్బులు కావాలంటూ వీరన్న వెంకటమ్మకు ఫోన్ చేసి మరిపెడకు వచ్చాడు. మరిపెడకు వచ్చాక ఆమెను కలిసి ఇద్దరు మద్యం (బీరు) కొనుగోలు చేసి పురుషోత్తమయ్యా గూడెం శివారు వెళ్లారు.అక్కడ మద్యం సేవిస్తుండగా వీరన్న డబ్బులు ఇవ్వాల్సిందిగా అడగగా వెంకటమ్మ లేవని, డబ్బులు ఇవ్వనని కరాకండిగా చెప్పేసింది. దీంతో ఆమె ఒంటి పై ఉన్న నగలు ఎలాగైనా అపహరించాలని వాటిని బలవంతంగా ప్రతిఘటించింది. గుంజుతుండగా ఆమె ఈ క్రమంలోనే బీరు సీసాని పగలగొట్టి ఆమె ముఖం





పై దాడి చేశాడని తెలిపారు. అనంతరం ఆమె స్కార్ఫ్ తోనే ఆమె గొంతుకు బిగించి హతమార్చి పక్కనే ఉన్న నీటి గుంటలో పడేసి నగలతో పరారయ్యాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో సీఐ రాజ్ కుమార్ నేతృత్వంలో హత్య కేసుగా నమోదు చేసి టెక్నాలజీ,హ్యూమన్ ఇన్ఫర్మేషన్ సహకారంతో వారం రోజుల్లోనే నిందితుడిని పట్టుకున్నారు.అతడి వద్ద నుంచి సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు,బైకు,సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.కాగా హత్య చేసి వెళ్తున్న క్రమంలో నిందితుడు అధికంగా మద్యం సేవించి ఉండడంతో మార్గమధ్యంలో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు.హత్య కేసును చాకచక్యంగా వారం రోజుల్లోనే చేధించిన సీఐ రాజ్ కుమార్,ఎస్సై బోలగాని సతీష్,కానిస్టేబుల్లు రమేష్,స్వామి, వేణు,మహేష్,రమ్య,శాంత, సందీప్ (డ్రైవర్)లను డీఎస్పీ అభినందించి ప్రత్యేక రివార్డ్ కోసం జిల్లా కార్యాలయానికి సిఫారసు చేశారు.




### సీతక్క స్ఫూర్తితో కొనసాగుతున్న సేవ
### సమాజసేవకు ఎక్సలెన్స్ అవార్డు అందజేసిన రాజ్ న్యూస్
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు
### గిరిజన గూడాలలో పాఠశాలల ఏర్పాటు
### విద్యా వ్యాప్తి కోసం కృషి చేస్తున్న చక్రవర్తి హాస్పిటల్ ఎండి తరుణ్ రెడ్డి

# సామాజిక సేవకు సముచిత స్థానం

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 7 (మేజర్ న్యూస్): ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుతోపాటు ములుగు జిల్లాలో నిరుపేద గిరిజన గొత్తి కోయ గూడాలలో విద్యా వ్యాప్తి కోసం శ్రమకు తగిన ఫలితం దక్కింది. జిల్లా కేంద్రంలోని చక్రవర్తి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ రెడ్డి నీ ఉత్తమ సామాజికవేత్తగా రాజ్ న్యూస్ ఆధ్వర్యంలో ఎక్సలెన్సీ అవార్డు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల మూరు వెంకట్ హాజరయ్యారు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా తాడ్వాయి మండలం తక్కెళ్ళ పాడు, మండల తోగు గొత్తి కొయ గూడెంలో ఉన్న 35 మంది గిరిజ నులకు ఉచితంగా నిత్యావసరకులు అందజేయడంతో పాటు వారికి విద్యను అందించాలని ఏకంగా పాఠశాలనే ఏర్పాటు చేసి అక్కడ గిరిజలకు విద్యను చేరువ చేశారు. దీంతో గుర్తింపు దక్కించుకున్న తరుణ్ రెడ్డి ని రాజ్ న్యూస్ ఆధ్వర్యంలో ఎక్సెన్స్ అవార్డు అందుకున్నారు. వైద్య వృత్తిలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ నిత్యం సమాజ సేవ కోసం తరుణ్ రెడ్డి పడుతున్న ఆరాటం అందరికీ స్ఫూర్తి స్ఫూర్తిదాయకం.








## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



శాయంపేట, సెప్టెంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని 1999-2000 సంవత్సరంలో తమతో పాటు పదవ తరగతి చదివిన తమ తోటి స్నేహితుడు బాసని చంద్రప్రకాష్ తల్లి బాసని అహల్య అనారోగ్య కారణాల వలన మృతి చెందగా తమ తోటి స్నేహితులు 11వేయిల రూపాయలను ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేసారు. అనంతరం స్నేహితునికి మనోద యిర్యం కల్పించి అహల్య ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్, మార్త సుమన్,నల్లెల దౌదర్, పోలబోయిన రాజేందర్,మాదారపు సూర్యప్రకాష్, అంకుశావళి, మార్త శ్రీను, నాలికె బిక్షపతి, బాసని భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంటు పోయినది

వరంగల్ జిల్లా ఉర్సు కరీంబాద్ ప్రాంతానికి చెందిన భలభద్ర జయలక్ష్మి W/O చక్రపాణి కి చెందిన ఇంటి కాగితాలు తీసుకెళ్తుండగా (ఇంటి నెంబర్ 18-8-39/1) బైక్ మీద వెళుతుంటే పడిపోయాయి. దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

8185001354,9398221891

## యూరియా కోసం వచ్చే రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ వెంట తెచ్చుకోవాలి

### గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్



గణపురం రూరల్ సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియా కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా పట్టా పాస్ బుక్ ఆధార్ జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఆదివారం రైతులకు విజ్ఞప్తి చేశారు. 2025 -26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ఎరువులు తీసుకునే రైతులు నిబంధన పాటించాలని అన్నారు. పట్టా పాస్ బుక్ లేని రైతులు మండల వ్యవసాయ అధికారి లేదా గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా సంతకం పెట్టించుకుని అట్టిపత్రాలను సొసైటీకి అందజేసి ఎరువులు తీసుకోవాల్సిందిగా కుమార్ యాదవ్ తెలిపారు.15 రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడం వల్ల రైలు మార్గాలు కొట్టుకపోవడం రహదారులు తెగిపోవడం వల్ల యూరియాకు కొన్ని రోజులు అంతరాయం ఏర్పడిందని పది రోజుల నుండి ప్రతిరోజు ఒక లారీ చొప్పున యూరియాను దిగుమతి చేసుకుంటున్నామని రైతులు యూరియా కొరత ఉందని కొంతమంది వ్యక్తులు ప్రభుత్వంపై వ్యతిరేకత భావం ఏర్పడే విధంగా పనిగట్టుకుని లేని యూరియా కొరతను సృష్టిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.రైతులు వారి మాయ మాటలు నమ్మొద్దని యూరియా సరిపడే విధంగా అందించడానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో ప్రతిరోజు యూరియా రావడం జరుగుతుందని రైతులు ఎటువంటి అపోహలను నమ్మొద్దని ఈ సందర్భంగా కుమార్ యాదవ్ అన్నారు.

## విద్యార్థినిలకు దాహం తీర్చని గురుకుల ప్రిన్సిపాల్



పరకాల, సెప్టెంబర్ 07: ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడినట్లు పరకాల కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి తెలిపారు. ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల/ జూనియర్ కళాశాలలో గురుకుల సిబ్బ ంది నిర్లక్ష్య వైఖరితో హాస్టల్లో తాగునీరు వచ్చే మోటర్ కాలిపోయిందని పేర్కొన్నారు. పిల్లలకు ఉదయం నుంచి బ్రేక్ ఫాస్ట్, లంచ్ చేసిన కూడా వారు నీళ్లు లేక గొంతు ఎండుకపోయి అవస్థలు పడుతున్న విషయం తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. కేవలం కొందరి పిల్లల పేరెంట్స్ అక్కడికి వెళ్ళి బయట నుండి వాటర్ బాటిల్ తీసుకొని పిల్లలకి ఇస్తే వారి స్నేహితులకు, మరి కొందరికి సహాయం చేసినట్లు తెలిపారు. పరకాల పట్టణం నుంచి వాటర్ సప్లై చేయించకుండా నిర్లక్ష్య వైఖరితో గురుకుల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉండడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జంపన్న వాగులో గల్లంతైన మృతదేహం లభ్యం



తాడ్వాయి సెప్టెంబర్ 07మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని మేడారం జం పన్న వాగులో యువ కుడు గల్లంతైన సం ఘటన ఆదివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం జనగామ జిల్లాకు చెందిన కానుగంటి మనిష్( 23 )తన స్నేహితులతో కలిసి ఆదివారం మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చారు. స్నేహితులతో కలిసి జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడానికి వాగులోకి దిగాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వాగులో మునిగి గల్లంతయ్యాడు.వెంటనే స్నేహితులు పోలీసులకు సమాచారం అందించారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు దాదాపు ఉదయం నుండి సాయంత్రం వరకు జంపన్న వాగులోఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు గాలించి మృతదేహాన్ని ఎట్టకేలకు బయటకు తీశారు.దీనిపై పస్రా సిఐ దయాకర్,డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు,స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,మధుకర్ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నారు.

# వరంగల్ కమిషనరేట్ లో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన ప్రక్రియ పూర్తి చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు శుక్రవారం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఉదయం చిన్న వడ్డేపల్లి చెరువులో చివరి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేయడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఏడాది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6619 విగ్రహాలు నిమజ్జనం కాగా ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2766, ఈస్ట్ జోన్ పరిధిలో 2190, వెస్ట్ జోన్ పరిధిలో 1963 గణేష్ విగ్రహాలు వివిధ చెరువుల్లో నిమజ్జనం చేసినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంతో శోభా యాత్ర ను ప్రశాంతంగా నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో శ్రమించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. అలాగే ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బందిని అభినందించారు. అలాగే పోలీసుల నిబంధనలు పాటిస్తూ నవరాత్రి, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి కావడంలో పూర్తి స్థాయిలో సహకరించినందుకు గణేష్



నవరాత్రి నిర్వాహకులు, అన్ని వర్గాల ప్రజలకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగు జిల్లాలో ఉన్న 32 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ 100 కోట్లు కేటాయించాలి

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్ : ఆపరేషన్ కగార్ పేరుతో రూ కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా హెలికాప్టర్లు, 35 వేల మంది సైన్యంతో గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలోని గిరిజనుల రవాణా సౌకర్యం కోసం 100 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ 100 కోట్లు కేటాయించకపోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఎద్దేవా చేశారు. యాకన్న గూడెం నుండి వెంకటాపురం వరకు అధ్వానంగా ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ 100 కోట్లు కేటాయించాలని సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలోచేపట్టిన పాదయాత్ర ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ పాదయాత్ర యాకన్నగూడెం నుండి 32 కిలోమీటర్లు సాగింది ఈ పాదయాత్రలో వందనాల మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్ర ముగింపు సభ అంబేద్కర్ సెంటర్లో గ్యానం నం వాసు అధ్యక్షతన జరిగింది. సభలో మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇసుక దోపిడీపై ఉన్న ఆసక్తి గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి లేదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లాల నుండి ప్రతినిత్యం 60, 50 టన్నుల బరువుతో వందలాదిరారీలు ప్రయాణం చేస్తా అన్నారు. అధిక బరువు వల్ల భద్రాచలం నుండి వెంకటాపురం 100 కిలోమీటర్ల మేర రహదారి అధ్వానంగా తయారయింది అన్నారు. గుంతలో పడి ద్విచక్ర వాహనదారులు, ఆటోవాలాలు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఏజెన్సీలోని ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి ప్రతిరోజు రూ కోటికి పైగానే ఆదాయం సమకూర్తుందన్నారు. ఇంత ఆదాయం వస్తున్న ఛత్తీస్గఢ్ సరిహద్దు రాష్ట్రంలో ఉన్న జిల్లాకు రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భద్రాద్రి అభివృద్ధి బీ ఆర్ఎస్ తోకాదు అని బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన భద్రాద్రి ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని ఏజెన్సీ ప్రజలకు చేసింది ఏంటని అన్నారు. భద్రాద్రి జిల్లా ప్రాంతంలో ఉన్న 65 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి భద్రాద్రి జిల్లా సిపిఎం నాయకత్వం ఉద్యమాలు చేస్తుందన్నారు. ములుగు జిల్లాలో ఉన్న 32 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ 100 కోట్లు





కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానని గుర్తు చేశారు. ఎర్ర జెండాకు పదవులు ముఖ్యం కాదని ప్రజా సమస్యలే ప్రత్యేక ఏజెండా అని తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని పోరాటాలు చేస్తూ ఉంటే స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, ఎంపీ బలరాం నాయక్, ఇన్చార్జ మంత్రి సీతక్కలు ఏం చేస్తున్నారని అన్నారు. సిపిఎం పార్టీ గొంతెమ్మ కోరిక అడగడం లేదని ప్రజల అవసరాల కోసం వంద కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 100 కోట్లు ఇవ్వమని పోరాడుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని రోడ్ల భవనాలశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

గ్రామస్తులకు కృతజ్ఞతలు..

**సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి వెంకటాపురం గ్రామ ప్రజల నుండి మంచి స్పందన లభించింది అన్నారు. రోడ్ల అధ్వానానికి నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గత నెలలో వెంకటాపురం బందుకు పిలుపునిస్తే వెంకటాపురం వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఎన్నడూ లేని విధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు దుకాణాలను మూసివేసి సిపిఎం చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా సిపిఐ (ఎం ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో వందలాది మంది సిపిఐ ఎం నాయకత్వంతో పాటు పాల్గొన్నారు అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, సిపిఐ ఎం మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను, వంకా రాములు, చారి, జజ్జరి దామోదర్, సాధన పల్లి దేవమణి, పరిశిక రాంబాబు, మాణిక్యం, తోట నాగేశ్వరావు, శ్రీను, భారీ ఎత్తున సిపిఐఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి బర్రె మృతి



జెడిమల్లంపల్లి, సెప్టెంబర్07 ( మేజర్ న్యూస్ సూర్య)మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోనిమంచినీళ్లపల్లిగ్రామం లో శనివారం రాత్రి గుర్రాల చిన్న సారయ్యపాడి రైతుకు చెందిన బర్రె మేత మేస్తూ ఉంటే సమీపంలో ఆగి ఉన్న డ్రైనేజ్ నీరు లోవిద్యుత్ ప్రవహించడం ద్వారాబర్రె మృతి చెందడం జరిగింది. కరెంట్ స్తంభంద్వారాసమీపంలో ఆగి ఉన్న డ్రైనేజ్ నీరు లో లో విద్యుత్ ప్రవహించడం ద్వారా బర్రె మృతి చెందడం జరిగింది. వెంటనే కరెంట్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారుల స్పందించి. కరెంట్ స్తంభకి ప్రవహిస్తున్నవిద్యుతుని . మరమ్మత్తులు చేయవలసిందిగా గ్రామ ప్రజల విజ్ఞప్తి. అధికారం నిర్లక్ష్యం ద్వారాఈరోజు బర్రె మృతి చెందింది. మృతి చెందిన బర్రె



స్థానంలో మనుషులు ఉంటే ప్రమాదం ఊహకు కూడా అందడం లేదనిగ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవడం జరుగుతుంది. వెంటనే కరెంట్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు. విద్యుత్ మరమ్మతులునిర్వహించి. కరెంట్ స్తంభని నీరు నిలవలేని ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిందిగా. గ్రామ ప్రజలు అధికారులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగాబర్రె మృతి చెంది నష్టపోయిన పాడి రైతు చిన్న సారయ్య కి కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు. ప్రభుత్వం ద్వారా వచ్చే నష్టపరిన అందించాలని. వీలైన త్వరగా నష్టపరహారంఅందించి తనను ఆదుకోవాల్సిందిగా న్యాయం చేయాల్సిందిగా. గుర్రాల చిన్న సారయ్యఅధికారులను కోరడం జరిగింది. మంచినీళ్లపల్లి గ్రామస్తుడు మహమ్మద్ రంజాన్ మాట్లాడుతూ మల్లంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి ఎన్నిసార్లు తమ గోడు వినిపించుకున్న డ్రైనేజ్ నీరు నిలువ ఉంటుందని వినతి పత్రం ఇచ్చిన స్పందించడం లేదని వారు తెలియజేశారు. డ్రైనేజ్ నీరు నిలువ ఉండడం



ద్వారా అందులో విద్యుత్ ప్రవహించి గుర్రాల చిన్న సారయ్య గారు బర్రె మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం. బర్రె స్థానంలో మనుషులు ఉంటే ఆ కుటుంబానికి తీరని లోటు కలుగుతుంది. గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి మంచినీళ్లపల్లి గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచాల్సిందిగా రంజాన్ కార్యదర్శిని కోరడం జరిగింది. కలెక్టర్ కి కూడా వినతిపత్రం ఇచ్చామని వారు తెలియజేశారు అయినా సమస్య పరిష్కారం కాలేదని ఈ యొక్క సంఘటనా ద్వారా ఆయన అధికారులు కళ్ళు తెరిచి సమస్యను పరిష్కరించాలని వారు కోరడం జరిగింది లేనిపక్షంలో మంచినీళ్లపల్లి గ్రామ ప్రజలతో కలిసి గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు

# కురవి సహకార సంఘం వద్ద రైతుల కోసం ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్ సూర్య: యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు సజావుగా యూరియాను అందించేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సుడిగాలిలా పర్యటిస్తున్నారు.రైతులను లైన్ లలో ఉంచడం, ఎలాంటి అవకతవకలు, అవాంచనీయ ఘటనలు లేకుండా కూపన్లు, యూరియా





బస్తాలు అందజేయడం వంటి అన్ని పనులను ప్రస్తుతం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పర్యవేక్షణలో పోలీస్ శాఖ నిర్వహిస్తుంది. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ రైతుల కష్టాలలో దైర్యం చెప్పడం కోసం గత మూడు. .నాలుగు రోజులుగా వ్యవసాయశాఖ బాధ్యతలను కూడా భుజానకెత్తుకొని నిర్వహిస్తూ అన్నదాతల నుంచి అభినందనలు అందుకుంటుంది.



## పుట్టిన రోజు వేడుక లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

గణపురం,రూరల్ సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన బొట్లపాటి నాగేశ్వర్ రావు తిరుపతమ్మ ల వారి యొక్క మనుమరాలు ఆద్య మొదటి జన్మదిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట రమణా రెడ్డి యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్ వాజిద్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి రూ.20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



రాయపర్తి సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కత్తి రమేష్ తండ్రి కత్తి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రమేష్ చిన్ననాటి మిత్రులు పూర్వ విద్యార్థులు ఆదివారం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి వంతు సహాయంగా 20 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు మల్లయ్య మృతి వారి కుటుంబానికి తీరనిలోటు అన్నారు రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కిష్టాది సురేందర్ గుండ్లపల్లి శ్రావణ్ కుమార్ గాదె వెంకన్న రాపాక రాజు ముప్పిడి రమేష్ మంద పూరి రాజు బానోత్ వెంకన్న సంపత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ బాలిక మృతి



ఇనుగుర్తి, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ ఓ బాలిక మృతి చెందిన సంఘటన ఆదివారం ఇనుగుర్తి మండల కేంద్రం లో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సంగెం యాకన్న మొదటి భార్య అయిన రజిత కుమార్తె సంగెం రచన (17) శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో ఇంటి వద్ద ఎవరు లేని సమయాన గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు.సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆమెను మహబూబాబాద్ లోని పానుగోటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు.చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు.ఇది ఇలా ఉండగా బాలిక చిన్నతనంలోనే తన తల్లిని కోల్పోవడం బాధాకరం.

# నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం







## ప్రైవేట్ టీచర్ల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వరంగల్ పశ్చిమ, సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: నవభారత నిర్మాణానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్, శ్రీ రాఘవేంద్ర మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ఉపాధ్యాయులను సత్కరించి,అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డిమాట్లాడుతూ సగటు ఉపాధ్యాయుడికి గౌరవం ఇవ్వడం అంటే మన రాబోయే తరానికి సన్మానం చేసినట్లని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు చాలా సమస్యలు ఉన్నాయని తన దృష్టికి తీసుకొచ్చారని రాబోవు రోజుల్లో తప్పకుండా మీ సమస్యలను పరిష్కరించే



విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. విద్యా బోధన అందిస్తూ పేదరికంలో ఉన్న ఉపాధ్యాయులకు తప్పకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూరేలా చూస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలను అందించేందుకు తోడ్పడునందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి అనిల్ కుమార్, ఐ ఎన్ టి య సి కూర వెంకట్,అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు ,కూరపాటి రమేష్,ముజీద్ కమిటీ సభ్యులు డోలి రాజు, ముకుందం, జిల్లా అధ్యక్షులు ప్రకాష్, చంద్ర మోహన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రాపర్తి సుజాత, అస్మా బేగం ,అనిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దంచి కొట్టిన వర్షం

మొదటి పేజీ తరువాయి..

భారీ వర్షానికి అండర్ బ్రిడ్జి పరిసరాలు జలమయం అయ్యాయి. అండర్ బ్రిడ్జి వద్దకు భారీగా వర్షపు నీరు చేరింది. వరద నీటిలో చిక్కున్న రెండు ఆర్టీసి బస్సులు మొరాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. అంతే కాకుండా వరంగల్, కరీమాబాద్ పలు డివిజన్ లో పెద్ద కాలువ పొంగి రొడ్డు పై ఇండ్లలో కి వర్షపు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అదేవిధంగా హనుమకొండ బస్టాండ్ పరిసరాల్లో వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు వాపోయారు.

### ప్రయాణికులను సురక్షితంగా చేర్చిన ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్....







అండర్ బ్రిడ్జి కింద భారీగా వర్షం నీరు చేరుకోవడంతో బస్సు ఒక్కసారిగా నీటిలో నిలిచి పోవడంతో సమాచారం అందుకున్న ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్ షుకూర్ తన సిబ్బందితో కలిసి తాళ్ల సహాయంతో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుక వచ్చారు.

### డి వాటరింగ్ చేపట్టిన బల్దియా డిఆర్ ఎఫ్ శానిటేషన్ బృందాలు...

అండర్ బ్రిడ్జి ప్రాంతంలో వరద నీటిలో చిక్కున్న రెండు ఆర్టిసి బస్సులో చిక్కుకొని స ఉన్న సుమారు 50 మంది ప్రయాణికులు బల్దియాకు చెందిన డిఆర్ఎఫ్ మాన్ సూన్ రెస్పాన్స్ బృందాలు, ఆర్డిసి సిబ్బంది, శానిటేషన్ అధికారులతో పాటు పోలీస్, రెవెన్యూ విభాగాలు వెంటనే స్పందించి తాళ్ల సహాయంతో వారిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించడమే కాకుండా నీటిలో ఇరుక్కుపోయిన బస్సులను నీటి లో నుండి క్రేన్ సహాయంతో బయటకు తీయడం జరగిందని అధికారులు తెలిపారు. అనంతరం ఆ ప్రాంతం లో నిలిచిన నీటిని డిఆర్ఎఫ్, మాన్ సూన్ బృందాలు డీ వాటరింగ్



ద్వారా వరద నీటిని తొలగించిన నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది అక్కడ పేరుకు పోయిన చెత్త బురదను తొలగించి ప్రజలు, వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలుగకుండా సజావుగా సాగేలా చేసినట్లు బల్దియా సిఎంహెచ్ తెలిపారు. కార్యక్రమంలో బల్దియా డిఎఫ్ఓ శంకర్ లింగం, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిలువెత్తు రూపం రావి నారాయణ రెడ్డి

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**సిపిఐ జిల్లా కార్యాలయంలో రావి నారాయణ రెడ్డి వర్ధంతి వేడుకలు**




హనుమకొండ , సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్, తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిలువెత్తు రూపం, తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించిన అగ్ర నాయకులు రావి నారాయణ రెడ్డి అని, వారి జీవితం స్ఫూర్తి దాయకమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి 34వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి 1908 సంవత్సరంలో నేటి యాదాద్రి భువనగిరి జిల్లా బొల్లేపల్లి గ్రామంలో జన్మించాడని, చిన్ననాటి నుంచి అభ్యుదయ భావాలతో పెరిగి అస్పృశ్యత నివారణ ఉద్యమం ప్రారంభించి కులం పేరుతో అస్పృశ్యతలకు గురవుతున్న వారితో కలసి సహపంక్తి భోజనాలు పెట్టించాడు. నాడు రష్యా సాధిస్తున్న ప్రగతికి ముగ్ధుడై కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షతుడైయారని అన్నారు. దేశమంతటా స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం పోరాటం కొనసాగుతుంటే నిజాం రాష్ట్రంలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండేదని, నిరంకుశ, నియంతృత్వ విధానాలతో సామాన్య ప్రజలు అనేక కష్టాలు పడేవారని, హైదరాబాద్ సంస్థానంలో భూస్వాములు, పెత్తందారులు దోపిడీవర్గాల, నిజాం పోలీసుల దాష్టీకానికి, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలకు అల్లాడిపోతున్న జనసామాన్యాన్ని ఆదుకునేందుకు రావి నారాయణరెడ్డి ఆంధ్రా జనసంఘం ఏర్పాటుతో తెలంగాణ పల్లెలు చైతన్యవంతమై క్రమంగా నిజం వ్యతిరేక ఉద్యమ బాట పట్టాయని తెలిపారు. అజ్ఞాతవాసం గడుపుతూ ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసి సాయుధ పోరాటం ప్రారంభించి పోరాటాన్ని ఉధృతం చేశాడని అన్నారు. 1946-48 మధ్యకాలంలో నిజాం సైనికులకు, గెరిల్లా దళాలకు మధ్య తీవ్ర పోరాటం నడిచిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి రావి నారాయణరెడ్డి నాయకత్వం వహించి ముందుకు నడిపించాడని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలో సాయుధ పోరాటం ఒక మహోజ్వల ఘట్టమని తెలిపారు. 1952లో భారత దేశంలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్గొండ లోక్సభ స్థానంలో కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేసి ఆ ఎన్నికల్లో నెహ్రూ కన్నా అధిక ఓట్లతో గెలిచి చరిత్ర సృష్టించాడని కొనియాడారు. ఏ పదవిలో ఉన్న నిరాడంబరంగా ఉండడం, ప్రజా సమస్యలను ప్రస్తావించి వాటిని పరిష్కరింపజేయడం వంటివి నారాయణరెడ్డి వ్యక్తిత్వానికి నిరాడంబరంగా ఉండడం, ప్రజా సమస్యలను ప్రస్తావించి వాటిని పరిష్కరింపజేయడం వంటివి నారాయణరెడ్డి వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. తన 60 ఎండ్ల వయస్సులో రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుని, అలాగే పార్టీలోని పదవులను కూడా వదులుకొని ఒక సాధారణ సభ్యుడుగా కొనసాగాడని అన్నారు. నల్లగొండకు నందికొండ ప్రాజెక్టు, నడికుడి రైల్వే జంక్షన్ తీసుకురావడంలో కీలకపాత్రను పోషించాడని, భూస్వామ్య కుటుంబంలో పుట్టినా దాని తాలూకు ఛాయలు కనిపించని ప్రజాస్వామ్యవాది రావి నారాయణరెడ్డి అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమయంలో తనకున్న వందల ఎకరాల భూమిని రైతు కూలీలకు పంచిన ఆదర్శ నాయకుడని, ఇలాంటి సంఘటనలు ఆయన జీవితంలో కోకొల్లలని తెలిపారు. వారు 1991 సెప్టెంబర్ 7న మరణించిన, మరణానంతరం భారత ప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిందని అన్నారు. రావి నారాయణ రెడ్డి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, కొట్టేపాక రవి, మలోత్ శంకర్ నాయక్, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పరపల్లి హై స్కూల్ ఉపాధ్యాయుడు ఎల్. మొగిలికి నేషన్ బిల్డర్ అవార్డు ప్రదానం చేసిన రోటరీ క్లబ్

చిన్నారావు పేట సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయుడు లెంకలపల్లి మొగిలికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేషన్ బిల్డర్ అవార్డు పురస్కార ప్రధానం జరిగింది. హనుమకొండ నయీమ్ నగర్ లోని వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఎల్ మొగిలి కి నేషన్ బిల్డర్ అవార్డును ప్రధానం చేశారు.పదవ తరగతిలో గత పది సంవత్సరాలుగా100% ఉత్తీర్ణత.బడిబాటలో విద్యార్థులను చేర్పించుట, విద్యార్థుల రవాణా కొరకు సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు, నోటు పుస్తకాలు పంపిణీ, విద్యార్థినుల సైకిళ్లకు వ్యక్తిగత ఆర్థిక






సహాయం, ఆయుర్వేద డాక్టర్లచే వైద్య శిబిరం ఏర్పాటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొండ్రాయి పాఠశాలకు 40 డ్యూయల్ డిస్క్ బెంచీలు, టేబుల్లు, ప్రింటర్ అందజేయడం వంటి కార్యక్రమాలన్నింటినో చేసిన మొగిలి సేవలను గుర్తించి నేషన్ బిల్డర్ అవార్డుతో సత్కరించినట్లు రోటరీ క్లబ్అధ్యక్షులు బేతి రవీందర్ రెడ్డి ,కార్యదర్శి గంగోజుల నరేష్, కోశాధికారి రాజకుమార్ మిరియాల, రొటేరియన్ అందె వేణు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు రాగి శశిధర్ ,కె.సంతోష్ కుమార్ పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ , వర్ధెల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 7,మేజర్ న్యూస్ (సూర్య): నేడు సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడడం లేదని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి అధికారులందరూ అన్ని మండల కేంద్రాలు, క్షేత్రస్థాయిలో 'రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం' లో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదని పేర్కొన్నారు.కావున ప్రజలు ఈ ప్రకటనను గమనించి సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ కోరారు.

# రైతులకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### యూరియా కేంద్రాల నిర్వహణ పంపిణీ పై

### టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 7,మేజర్ న్యూస్ (సూర్య): యూరియా పంపిణి కేంద్రాల నిర్వహణ రైతులకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు,జిల్లాలో యూరియా కేంద్రాల నిర్వహణ యూరియా పంపిణీ శనివారం, ఆదివారం తీసుకున్న చర్యల పై జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార శాఖ సంబంధిత సిబ్బందితో ఆదివారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు పంపిణీ చేయుచున్న యూరియా కు సంబంధించి రైతులకు పూర్తి సమాచారం అందిస్తూ ఈరోజు జరిగిన అమ్మకాలు రేపు జరగబోయే అమ్మకాలలో పకడ్బందీగా వ్యవహరించాలని, కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అదనపు క్యూలైన్లను పెంచాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు ఏర్పాట్లు చేయాలని ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా అలాగే ప్రైవేటు ఫర్టిలైజర్స్ దుకాణాలలో ఉన్నటువంటి స్టాకును పూర్తిస్థాయిలో రైతులకు అందించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాలతో పాటు అవసరం అయితే మరిన్ని కేంద్రాలను పెంచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.పూర్తిగా పారదర్శకంగా రైతులకు ఆన్లైన్ మిషన్ ద్వారా యూరియాను పంపిణీ చేయాలని సూచించారు, ప్రత్యేక విధులలో ఉన్నటువంటి సిబ్బంది పక్కాగా క్షేత్రస్థాయిలో అమ్మకాళ్ళ కేంద్రాలలో ఉంటూ ప్రతి కొనుగోళ్ల పై రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, తదితర సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి రానున్న రోజుల్లో వచ్చే యూరియాను రైతులకు అందించుటకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితర అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## తండ్రిపై కత్తెరతో దాడి చేసిన కుమారుడు

### కొడుకు అరెస్టు కేసు నమోదు

భూపాలపల్లి,టౌన్ సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మారక్స్ కాలనీకి చెందిన మంగళంపల్లి నర్సింగమూర్తి పై అతని కుమారుడు కత్తెరతో దాడి చేసిన ఘటన వివరణ చోటు చేసుకుంది. సింగరేణి ఉద్యోగం చేసే నర్సింగమూర్తి ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంట్లో కొడుకు కార్తీక్ తో గొడవ జరగడంతో క్షణికావేశంలో కొడుకు కార్తీక్ పక్కనే ఉన్న కత్తెర పట్టుకొని కొట్టగా దవడ పై రెండు కుట్లు పడ్డాయి మంగళంపల్లి నరసింహమూర్తి భార్య పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసింహమూర్తిని కొట్టిన అతని కొడుకు కార్తీక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

### రేగొండలో కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి

### ఆలయ ఆర్చి ప్రారంభం



రేగొండ, సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం-చిట్యాల రోడ్డులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి (స్వాగత తోరణం)ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. భక్తుల సౌకర్యార్థం కొడవటంచ ఆలయంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భిక్షపతి, ఆలయ ఈవో మహేష్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, పాక్స్ చైర్మన్ విజ్జన్ రావు, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, జిల్లా, మండల కాంగ్రెస్ నేతలు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు

**- కెసిఆర్ హయంలో రాజు గా బ్రతికిన రైతులు**

**- యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్ధ ప్రభుత్వ పాలన వల్లనే**

**- మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు**



వర్ధన్నపేట సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : కెసిఆర్ ప్రభుత్వ హయాం లో రాజుగా బ్రతికిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినండి రైతులు అరిగోస పడుతున్నారని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద ఎంపీటీసీ 1, 2 విస్తృత స్థాయి కార్యకరల సమావేశం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి ఆధ్వర్యం లో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్ధ ప్రభుత్వ పాలన వల్లనే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారన్నారు.ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుందన్నారు. కెసిఆర్ హయంలో రాజు గా బ్రతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్థులుండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుందని సరైన పాలన లేదన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' నిధులు విడుదల చేసిందన్నారు.గతంలో నేను ఈ ప్రాంతానికి ఎంత మేలు చేసానో మి అందరికి తెలుసు అన్నారు. కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మనవారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు. సర్వేలన్నీ మన వైపే ఉన్నాయన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలన్నారు. పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు.తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, ఇంచార్జీలు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ , సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు సన్మానం



చెన్నారావుపేట సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురా లుగా,ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా సెప్టెంబర్ 5 న శిల్పకళా వేదిక,హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న లింగాల ప్రవీణ్ కుమార్ సతీమణి సునీత ను కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి, పూల గుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు ,రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంచ ప్రభాకర్ పాపయ్యా పేట గ్రామ పార్టీ అధ్యక్షులు, మహమ్మద్ అమిరుద్దీన్, మండల మైనారిటీ సెల్ ప్రెసిడెంట్, ఉప్పరి కొమురయ్యా, మేడి సాయి, కన్నం కుమార్ కుండే భద్రయ్య,ఉప్పరి నరసింహ స్వామి, మొర్రి వీరస్వామి, అన్న కొమురయ్యా బహూత్ మహేందర్, అన్నబోయిన అనిల్ లింగాల సారంగం లింగాల రవీందర్ లింగాల సదయ్యా, లింగాల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

శాయంపేట, సెప్టెంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని 1999-2000 సంవత్సరంలో తమతో పాటు పదవ తరగతి చదివిన తమ తోటి స్నేహితుడు బాసని చంద్రప్రకాష్ తల్లి బాసని అహల్య అనారోగ్య కారణాల వలన మృతి చెందగా తమ తోటి స్నేహితులు 11వేయిల రూపాయలను ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేసారు. అనంతరం స్నేహితునికి మనోదయిర్యం కల్పించి అహల్య ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్, మార్త సుమన్,నల్లెల దేవేందర్,పోలబోయిన రాజేందర్,మాదారపు సూర్యప్రకాష్, శ్రీ అంకుశావళి,మార్త శ్రీను, నాలికె బిక్షపతి, బాసని భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నిమజ్జనం



## లడ్డు వేలం లో రూ.18500/- పలికిన అక్కల్ చెడ గణపతి లడ్డు

చెన్నారావుపేట సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో నిన్న రాత్రి గణపతి ఉత్సవాల సందర్భంగా నవరాత్రి పూజలు అందుకున్న గణపతి మహిళలు యువకుల కోలా హలం నడుమ నిమజ్జన కార్యక్రమం జరిగింది.. నిర్వాహకులు చిన్నారులకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా చిన్నారులు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన లడ్డు వేలంలో గ్రామానికి చెందిన పడిదం అనిల్ 18500/- రూపాయల కు దక్కించుకున్నారు..లక్కీ డ్రా లో ఇదే గ్రామానికి చెందిన ముస్లిం చిన్నారి మహమ్మద్ అలైనకి అనుగ్రహించింది...ఉత్సవ కమిటీ సభ్యులు వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం గణపతి ఊరేగింపు లో ఉత్సవ కమిటీ సభ్యులు పులిశెరు రాజేందర్,ఒంటరి అశోక్, పడిదం అనిల్, కరెడ్ల శివ,ఇస్లావత్ స్వామి, నాయక్, పడిదం రాకేష్, సురేష్ ఊశిల్ల రాజు, పెండ్యాల నగేష్,పడిదం సునీల్ ,హరిక్రిష్ణ, ప్రశాంత్,పవన్, పెండ్యా ల త్రినేశ్, బోనగిరి రాజు, గొడిశాల రాజు, ప్రసాద్ శ్రీకాంత్, సురేష్, యు వతులు అనిత,అనూష, సుప్రియ, రవళిక,రవళి, కవిత, హేమలత, రజిని, ప్రవళిక,రాజేశ్వరి,మౌనిక, త్రిష,సంధ్య సింధు ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



## యాదవ భవన్ ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

## గొర్ల కాపరులకు ప్రమాద బీమా ఇవ్వాలి

## అఖిలభారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంక సంపత్ యాదవ్

కమలాపూర్ సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రస్థాయిలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంక సంపత్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల అఖిల భారత యాదవ మహాసభ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. యాదవులకు గ్రామస్థాయిలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, గొర్ల కాపరులకు ప్రమాద బీమా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జనాభా దామాషా పద్ధతిలో యాదవులకు రావలసిన పదవులు ఇవ్వాలన్నారు. యాదవులు అంతా ఐక్యంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా సల్పాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపాక చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులుగా మేకల రవి, ఉపాధ్యక్షులుగా పాక రవీందర్, ముగ్రి ఓదెలు, భాష బోయిన రమేష్, గడల కొమరయ్య, అట్ల చంద్రమౌళి, కార్యదర్శులుగా దుండ్ర గోపాల్, కుమారస్వామి, వంగ రాజుకుమార్, కసర బోయిన రాజయ్య, ఎల్లబోయిన రవీందర్, ప్రచార కార్య దర్శిగా ఎర్రగుళ్ల రవి లను నియమించారు. అఖిల భారత యాదవ మహా సభ యూత్ అధ్యక్షులుగా బోయిని శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రగోళ్ల రజినీకాంత్, ఉపాధ్యక్షులుగా కొడారి అరుణ్, దొంగల సుమన్, వంగ రాజకుమార్, ప్రచార కార్యదర్శిగా వంగ రమేష్ లను నియమించారు. ఇచ్చి న బాధ్యతలను యాదవుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరుతూ నూ తనంగా ఎన్నికైన కమిటీకి బంక సంపత్, పాక శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.



## రేణుక ఎల్లమ్మ తల్లికి 80 వేల విలువగల

# మకర తోరణం అలంకరణ

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) సెప్టెంబర్ 07, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలంపల్లగుట్ట గ్రామంలోగ్రామస్తుడు చిర్ర వెంకటేశ్వర్లు రేణుక దంపతుల కుమారుడు కోడలు డాక్టర్ చిర్ర సుమన్ గౌడ్ హరీష దంపతులు ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారికి 80,000 విలువ గల మకర తోరణం అలంకరణ చేశారు.ఈ భక్తి సేవ ద్వారా అమ్మవారి కృప ఎల్లప్పుడూ దాతల కుటుంబానికి ఉండాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పల్లగుట్ట గ్రామ గౌడ కులస్తులు, ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జనం

## స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ పోలీస్ కమీషనర్ అలాగే వెస్ట్ జోన్ జనగాం డిసిపి సూచనల మేరకు స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలో గణనాధుని నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగిందని స్థానిక సీఐ వేణు ఆదివారం తెలిపారు.ఈ వినాయక నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా, ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించిన పోలీస్ అధికారులకు, ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు, యూత్ సభ్యులకు, అన్ని మతాల పెద్దలకు, పీస్ కమిటీ సభ్యులకు, రాజకీయ నాయకులకు, గ్రామ పెద్దలకు, ప్రతి ఒక్కరికి సీఐ ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ మండల అధ్యక్షులుగా మంద నరేష్,ఉపాధ్యక్షులుగా అలువల కళ్యాణి ,.ప్రధాన కార్యదర్శి నూనె తిలక్,మండల అధికార ప్రతినిధి భూక్యా రాజు,సోషల్ మీడియా ఇంచార్జీ మొగ్రి సంతోష్,కమిటీ సభ్యులుగా బాదావత్ చందర్,కె శివ,బాదావత్ సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో నన్ను మండల అధ్యక్షుడు గా నియమించిన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ మరియు మండల కమిటీ సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతు అలాగే సమాజం లో అవినీతి అక్రమాల కు తావు లేకుండా ప్రజా సమస్యల పై తన వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది...

# ఆర్యవైశ్య మహాసభ

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 07):-** ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ భవనం వద్ద జాతీయ జెండాను డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు జెండా ఎగురవేసి పెద్దలు అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ గీతాలపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు ఒక ప్రాముఖ్యత ఉందని జనగామ జిల్లాలో 12 మండలాలు 11 మండలాలు ఎలక్షన్ ఘనంగా నిర్వహించి ప్రమాణ స్వీకారాలు చేయడం జరిగిందని అలాగే ఇంతవరకు గతంలో 1200 మంది సభ్యత్వాలు ఉండేవని అవి ఇప్పుడు కొత్తగా 1400 సభ్యత్వాలు అనగా మొత్తం 2600 సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలపడం జరిగింది. ఈ మధ్యలోనే మిగిలిన మండలం జనగామ మండలం కూడా ఎలక్షన్లు పెట్టి మొత్తం జిల్లా మొత్తం ఎలక్షన్లు అయినట్టుగా ప్రకటిస్తారని తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపయ్య , ఛాంబర్ అధ్యక్షులు పోకల లింగయ్య , మాజీ ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు మహంకాళి హరిచంద్రగుప్త జిల్లా కోశాధికారి బెజిగం బిక్షపతి జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, రామినీ రాజేశ్వర్, రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు ఐతా శ్రీకాంత్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మంజునాథ్, గోడుశాల శివరామకృష్ణ కందుకూరి కైలాసం, శ్రీనివాసు, అల్లాడి ప్రభాకర్ రేణిగుంట కృష్ణ లగిశెట్టి వీరలింగం వెంకటేశ్వర్లు పూల్లూరు శ్రీనివాస్, తెరల నరసింహ రాములు, పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



**జనగామ టౌన్ సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య** జనగామ పట్టణ కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎండి దస్తగీర్ గారి చెల్లె ఎండి షమీం సుల్తానా 65 సంవత్సరాలు అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించింది. అంబేద్కర్ నగర్లోని ఆర్డిఓ ఆఫీసు వద్ద గల వారి ఇంట్లో షమీం సుల్తానా పార్దివ దేహాన్ని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి మోకు కనుకరెడ్డి సందర్శించి ఎండి దస్తగిర్ వారి మేన అల్లుళ్ళు అన్నదమ్ములను అక్కచెల్లెళ్లను పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఎండి దస్తగిరి సిపిఎం ఉద్యమాలకు చిన్నతనంలో ఆకర్షితుడై నాటి నుండి వారి కుటుంబ సభ్యులందరూ అన్నదమ్ములు అక్క చెల్లెలు సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారు. అలాగే వారి పెద్ద అన్న ఎండి గౌస్ కాకతీయ రైలు ప్రమాదంలో ప్రయాణికులను కాపాడి తన ప్రాణ త్యాగం చేశాడని గుర్తు చేశారు. ఆయన కుమారుడు ఎండి అజారుద్దీన్ ఈరోజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నాడని తెలిపారు. షమీముకు ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ పక్షాన జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్ కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ జనగామ పట్టణ దళిత సంఘం నాయకులు మల్లిగారి రాజు వారి కుటుంబ సభ్యులు ఎండి అబ్దుల్లా ఖదీర్ అన్వర్ రఫిక్ వారి కుమారులు ఎండి కమాల్ వసీం అక్బర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలి



## - ఆవునూరి మధు

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 7** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించటం ద్వారా పేద ప్రజల హక్కులకు రక్షణ చేయూత నివ్వాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఆదివారం అల్లిగూడెంలో ఏజన్సీలో పార్టీ గ్రామ ముఖ్య లీడర్ల జనరల్ బాడీ సమావేశం బానోత్ నర్సిహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ జనరల్ బాడీకి ముఖ్య అతిధిగా హాజరైన ఆవునూరి మధు ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో నియంతృత్వ ఫాసిస్టు విధానాలు అమలు జరుగుతున్నాయని, పీడిత ప్రజల,మైనారిటీల,దళిత, ఆదివాసీల హక్కులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. అర్బన్ నక్సలైట్ల పేరా లౌకిక ప్రజాస్వామిక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నారని,ఆపరేషన్ కగార్ పేర ఆదివాసీలను,మావోయిస్టులను వందల సంఖ్యలో హతమారుస్తున్నారని అన్నారు. కార్పోరేట్ వర్గాల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం నెత్తురు టేరులను పారిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా వాయిదా వేస్తూ వస్తున్నదని తద్వారా గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. హై కోర్టు ఆదేశించినా స్థానిక ఎన్నికలు జరపటంలేదని,కుంటి సాకులతో వాయిదా వేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని, అందుకే స్థానిక ఎన్నికలు జరపటానికి భయపడుతున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజల హక్కులు హరించబడుతున్నాయని,ప్రజల హక్కుల పరిరక్షణ కోసం విప్లవ పార్టీ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీని ప్రజలు ఆదరించాలని అన్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంచి విజయాలు సాధించాలని అన్నారు. ఈ జనరల్ బాడీలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ బయ్యారం మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీ క్రిష్ణ, పార్టీ జిల్లా నాయకులు యాకన్న,పూనెం బిక్షంలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ హెూలీ, భూక్యా రాము,శోభన్,గంగారపు బిక్షం,సూర్నపాక రాంబాబు, పూనెం లింగన్న,పూనెం వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి,చింతా క్రిష్ణ, భూక్యా శంకర్ పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పెద్దవంగర సెప్టెంబర్ 7 (సూర్య న్యూస్)** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. పెద్దవంగర మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 12 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి ప్రశంసా పత్రంతో పాటు, శాలువాతో ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దవంగర వారిచే ఉత్తమ ఉపాధ్యాయులుగా

1. సంకేపల్లి రవీందర్ రెడ్డి (రిటైర్డ్ పీజీ హెచ్ఎం),
2. తిరునగరి శేషవల్లి (పిజిహెచ్ఎం- జెడ్ పి హెచ్ ఎస్, వడ్డెకొత్తపల్లి )
3. కొయ్యాడ సదయ్య (స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్- జెడ్ పి హెచ్ ఎస్ పెద్దవంగర ),
4. చంద్రగిరి ప్రభాకర్ స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్- జడ్పిహెచ్ఎస్ చిట్యాల)
5. గూడా వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ సోషల్ -జెడ్ పి హెచ్ ఎస్ జాలాల్ పురం),
6. చిక్కాల సతీష్ (ఎస్ జి టి- ఎంపీపీఎస్,ఆర్ సి తండా )
7. చీనూరి దయాకర్ (ఎస్ జి టి- ఎంపీపీఎస్ బిసి తండ)
8. కోడూరి మధుసూదన్ రెడ్డి (ఎస్జిటి- ఎంపీపీఎస్ కొరిపల్లి తండ)
9. బానోత్ రవి (ఎస్ జి టి -ఎంపీయుపిఎస్ కొరిపల్లి)
10. ఎర్ర వెంకన్న (ఎస్ జిటి- ఎంపిపిఎస్ శంకర్ తండ)
11. కప్పల సరిత (సి ఆర్ టి మ్యాథ్స్- కేజీబీవీ పెద్దవంగర ) 12.వేముల ప్రకాష్ (ఎస్ జి టి- ఎంపీయుపిఎస్ చిన్నవంగర) లను ఘనంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అందుకోసం ఉపాధ్యాయులకు సన్మానించామని అన్నారు. విద్యార్థులకు, మహిళలకు, రైతులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు చేయడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏదునూరు శ్రీనివాస్,లయన్స్ క్లబ్ సభ్యులు రాపోలు శ్రీనివాస్, ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, జలగం సతీష్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, కేశబోయిన సుభాష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి పరామర్శ

- కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం
- సీనియర్ నాయకులు కోతి కొమరయ్య గౌడ్,గంధసిరి శ్రీనివాస్ గౌడ్
- కోతి పద్మ కుటుంబానికి 100 కిలోల బియ్యం, రూ.3 వేల నగదు అందజేత






**కేసముద్రం, సెప్టెంబర్ 7:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు కోతి అరుణ్, సందీప్ తల్లి కోతి పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పద్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ నివాళులు అర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. దీంతోపాటు మృతురాలు కుటుంబానికి 100 కిలోల బియ్యం, రూ.3 వేల నగదు అందజేసి సమ్మయ్య గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కోతి కొమరయ్య గౌడ్ మాట్లాడుతూ... మా ఇంటి కన్నె గ్రామంలోనే కాకుండా ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట వరదెల్లి వెంకటేశ్వర్లు, పెదగాని వెంకటేశ్వర్లు, గంధసిరి వెంకటేశ్వర్లు, కోతి వెంకటరమణ,బుర్ర కుమార స్వామి, గంధసిరి శ్రీనివాస్, అంబాల మురళి,వర్దిల్లి సంపత్, మునికుంట్ల కన్నయ్య, బుర్ర ప్రభాకర్, బుర్ర శీను,కదిర సమ్మయ్య ,కదిర రాజు,వర్దెల్లి రాజు, కారుపోతుల శ్రీను, బుర్ర అశోక్, బండారు నరసయ్య, బండారు యుగంధర్, గంధసిరి మల్లేష్,కోతి బాల జగన్ గౌడ్, గిరగాని శ్యామ్,కారు పోతుల మహేష్ పాల్గొన్నారు.

# అధ్యాపకునికి ఆత్మీయ సత్కారం

- ఉత్తమ అవార్డు రావడంతో పూర్వ విద్యార్థుల హర్షాతిరేకాలు
- సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం




**పెద్దవంగర సెప్టెంబర్ 7 (సూర్య న్యూస్)** గురుపూజోత్సవం పురస్కరించుకుని పెద్దవంగర మండలంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న ఔతాపురం జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం పి.కళాధర్ ను వడ్డెకొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులైన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మరియు బిఆర్ఎస్ మండల నాయకుడు కేశబోయిన సుభాష్ లు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గది నుండి మొదలవుతుందని,, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ఎంతో కీలకపాత్ర పోషిస్తారని, ఏమీ ఆశించకుండా ప్రతి విద్యార్థిని ప్రయోజకులను చేయాలనే సంకల్పం ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందని, సమాజంలో ప్రతి ఒక్కరి చేత గౌరవించబడే ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు అని అన్నారు.

# లంబాడిల శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

- లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు



**కొడకండ్ల,సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) :** కొడకండ్ల,మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోతు వీరేశనాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గిరిజన నాయకులు మాట్లాడుతూ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు. ఇంకా కొంతమంది ఆదివాసి నాయకులు లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ చెయ్యడం జరిగింది. లంబాడీలు భారత రాజ్యాంగం ఎస్టిల రిజర్వేషన్ ను ఆర్టికల్ 342 పకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో చేర్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. తెల్లం వెంకట్రావు,సోయం బాబురావు ఆరోపణలు నిజం కాదని, లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లంబాడి కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారుఅని వారు అన్నారు. ఈనెల 9న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో లంబాడీల శాంతి ర్యాలీ 10 వేల మంది లంబాడీలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం నుండి లంబాడీలు స్వచ్ఛతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్,జేఏసి రాష్ట్ర నాయకులు బానోతు మహేందర్ నాయక్,భూక్య శ్రీను నాయక్, మాజీ జిసిసి చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధరావత్ జై సింగ్ నాయక్. ఎల్,జేఏసి పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ ధరావత్ కిషన్ నాయక్ ఎల్, జేఏసి ఉమ్మడి జిల్లా ఉద్యోగుల కోకన్వీనర్ ధరావత్ రామ్ సింగ్ నాయక్, లాకావత్ నాగరాజు నాయక్, భూక్య మంగ్యా నాయక్, భూక్య సాయికుమార్, భూక్య నాగన్న నాయక్, గుగులోతు వీరు నాయక్, బానోతు రాజన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి రక్షిత కు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం

- పట్టు వస్త్రాల బహుకరణ



**కేసముద్రం, సెప్టెంబర్ 7:** కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన ఇనుముల సుజాత-కర్ణాకర్ దంపతుల కుమార్తె రక్షిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక ఆదివారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ వేడుకలో పాల్గొని చిన్నారి రక్షిత కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటూ రక్షితని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,రవి, కృష్ణ మలిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడమంటే మరొకరికి ప్రాణదాతలు కావడమే

- మాజీద్ అఫ్సర్ జనగామ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి
- రక్తదానం ద్వారా దాతల ఆరోగ్యం మెరుగుపడుతుంది
- డాక్టర్ అబ్దుల్ మొయిజ్ ఏకే చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్





**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 07):-** మీలాద్ ఉన్ నబి పురస్కరించుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.పెద్ద ఎత్తున కుల మతాలకు అతీతంగా రక్తదానం చేసిన దాతలు.జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ లో ఏ.కే చారిటబల్ ట్రస్ట్ కార్యదర్శి మాజీద్ అఫ్సర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు, కార్యక్రమంకు ప్రముఖ వైద్యులు ట్రస్ట్ ఛైర్మెన్ డాక్టర్ అబ్దుల్ మొయిజ్ హాజరువగా జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున దాతలు రక్త దానం చేసారు, ఈ సందర్భంగా మాజీద్ అఫ్సార్ మాట్లాడుతూ ఏకే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద మధ్యతరగతి వర్గాల కోసం కొన్నేళు ్లగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని అలాగే మీలాద్ ఉన్ నబి పురస్కరించుకొని సమాజానికి మేలు చేసే రక్తదాన శిబిరం వంటి కార్యక్రమం నిర్వహించామని రక్తదానం అనేది ప్రాణదానం వంటిదేనని, ఒక యూనిట్ రక్తం ద్వారా నలుగురికి ప్రాణం దక్కుతుందని తెలియచేసారు, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు పెరగాలని కోరారు, ముఖ్యంగా యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ప్రేరణ కలిగిస్తుందని మతపరమైన వేడుకలను శాంతి, సామరస్య వాతావరణంలో జరుపుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగకరంగా ఉండే విధంగా జరపడం మంచి ఉదాహరణ" అని తెలిపారు, తమపిలుపు మేరకు పెద్ద సంఖ్యలో వచ్చి రక్త దానం చేసిన దాతలకు ముఖ్యంగా యువకులకు ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమం లొ సైఫ్, కైఫ్, అర్షద్ ఉర్ రెహమాన్, మొయిజ్, గౌసి, సాదిక్, మాజీ కౌన్సిలర్ సమద్, సాజిద్, అజర్, షకీల్, జాని, గులాం, ముజ్జు, టిప్పు, రియాజ్, రిజ్వాన్, అశ్రఫ్, ఖాదర్ షరీఫ్, తదితరులు పాలుగోన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 07):-** ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక జనగామలోని గాయత్రి గార్డెన్లో అట్టాహాసముగా గురుపూజోత్సవం జరిగినది దీనికి సభాధ్యక్షులుగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్ది వెంకటేశం డిప్యూటీ కమిషనర్ వాణిజ్య పనులు హాజరైనారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎవరు చేయలేని విధముగా 60 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలను ఎంపిక చేసి 12 మండలాల్లో ఉన్న ఉత్తమ ఉపాధ్యాయులకు గుర్తించి వారికి గురుపూజోత్సవం సందర్భంగా అట్టహాసముగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈనాటి ముఖ్య అతిథి పెద్ది వెంకటేశం మాట్లాడుతూ జనగామ జిల్లాలో 12 మండలాలకు గాను 11 మండలాలు విజయవంతంగా ఎలక్షన్లు చేసి 1200 మంది సభ్యత్వంలో ఉన్న జిల్లాను 2700 సభ్యత్వాలు చేపించిన ఘనత ప్రమోద్ కుమార్ గారిదేనని వీరికి సహకరించిన టీమ్ మెంబర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అలాగే ముందు ముందు జిఎస్టి లో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే నన్ను సంప్రదించండి అని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమానికి అతిథులుగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పజ్జూరి గోపయ్య రైస్ మిల్లర్ అధ్యక్షులు పజ్జూరి జయహరి వరంగల్ నుండి గట్టు రత్న ప్రసాద్ హాజరైనారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు అందరూ మాట్లాడుతూ ఎవరూ చేయలేని విధంగా జనగామ జిల్లాలో అట్టహాసముగా గురుపూజోత్సవం చేసిన టీమ్ అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కోశాధికారి బెజగం బిక్షపతి మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి వరూధిని ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ కోశాధికారి తమ్మి స్రవంతి యూత్ జిల్లా అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్ వాసవి సేవాదలు అధ్యక్షులు నాగమల్ల సోమయ్య, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జోన్ చైర్మన్లు కురేళ్ళ వేదకుమారు, గందె సోమన్న మాశెట్టి వేణుగోపాలు, 12 మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు



## మెకానికల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ సాధించిన ధరావత్ దేవ్ సింగ్ నాయక్



**దేవరుప్పుల సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని బంజర గ్రామానికి చెందిన ధరావత్ భీలు నాయక్ కుమారుడు ధరావత్ దేవ్ సింగ్ నాయక్ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించాడు. ఆదివారం డాక్టర్ పట్టా సాధించిన ధరావత్ దేవ్ సింగ్ నాయక్ ను గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామపంచాయతీలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న గ్రామం నుండి విద్యనభ్యసించడానికి వెళ్లి ఉన్నత చదువులు చదివి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ పట్టా పొందడం దేవరుప్పుల మండలానికే గర్వకారణమని తెలిపారు. దేవ్ సింగ్ నాయక్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని విజయ తీరాలకు చేరాలన్నారు. అనంతరం డాక్టరేట్ సాదించిన దేవ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఉడుదుడుకులు ఎదుర్కొని కష్టపడుతూ చదువును ఇష్టంగా మలుచుకొని డాక్టరేట్ సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ రామచంద్రు నాయక్ భాశెట్టి సోమయ్య మెండగుజుల శేఖర్ కేవులోతు రాజేందర్ సంగీ కర్నాకర్ దేవర వీరన్న గవ్వల మహేందర్ ధారవత్ దేవేందర్ కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి



**దేవరుప్పుల సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య):** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మండల కేంద్రంతో పాటు మాదాపురం పడమటి తండా కోలుకొండ గ్రామాలలో బీజేపీ నాయకులు ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమైందని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బస్వ భాస్కర్ సంపర్క్ యోజన మండల కన్వీనర్ వాసు నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి రంగు రాములు జిల్లా కార్యదర్శి నవీన్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ ఎన్నికల ఇన్చార్జి నరసింహ చారి మాజీ మండల అధ్యక్షుడు పెద్దగోని రాజు తిరుపతి నాయక్ అన్వేష్ నాయక్ రంజిత్ రాజు సత్తిరెడ్డి చిన్నయ్య మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య):** అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఆపి అనుమతి పత్రాలు చూపించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో ట్రాక్టర్ ను పట్టుకొని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ పల్లపు సాంబరాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

## - లంబాడి, కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్న తెలివిలేని తెల్లగం వెంకట్రావు, సోయిలేని సోయం బాబురావు



**దేవరుప్పుల సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య):** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లగం వెంకట్రావులు కులాల మధ్య చిచ్చు పెడుతున్న తీరుపై తీవ్రంగా మండిపడ్డ లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సభ్యులు బానోతు మహేందర్ నాయక్ భూక్య శ్రీను నాయక్ నియోజకవర్గ జేఏసీ ఇంచార్జ్ ధరావత్ జైసింగ్ నాయక్. ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో లంబాడి కులస్తులపై జరుగుతున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసనలు తెలిపారు. లంబాడీలు భారత రాజ్యాంగం ఎస్టీల రిజర్వేషన్ ను ఆర్టికల్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని, తెలివిలేని తెల్లం వెంకట్రావు, సోయిలేని సోయం బాబురావు ఆరోపణలు నిజం కాదని లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లంబాడి కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని వారు అన్నారు. సెప్టెంబర్ 09వ తేదీన వరంగల్ లో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతి ర్యాలీలో పాలకుర్తి నియోజకవర్గంలోని బంజారా సమాజం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం లంబాడి జేఏసీ సభ్యులు దారావత్ కిషన్ నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ ధరావత్ మహేష్ నాయక్ ధరావత్ గణేష్ నాయక్ బానోతు రాజన్న నాయక్ బానోత్ నవీన్ నాయక్ లకావత్ నాగరాజు నాయక్ లాకావత్ లాలూ నాయక్ బానోతు జహిందర్ నాయక్ జాటోత్ ఆనంద్ నాయక్ భానోత్ రవి నాయక్ భూక్య మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ కేంద్రం తనిఖీ



**కేసముద్రం, సెప్టెంబర్ 7:** కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ కేంద్రాన్ని ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లోని యూరియా నిలువలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, అక్విటెన్స్ పరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..సొసైటీ పరిధిలో ఆయా సెంటర్ల వారిగా వారికి వచ్చిన యూరియా నిలువలను, పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు ఆధారంగా ఏ రోజు కా రోజు రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. ఆయా సెంటర్లకు అలాట్మెంట్ అయిన యూరియాను ఆ యొక్క రెవిన్యూ గ్రామ రైతు సోదరులు వచ్చిన రోజే వారి ఆధార్ కార్డు, భూమి పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకువెళ్లి యూరియా పొందాలని తెలిపారు. 24 గంటల లోపు యూరియాను తీసుకోని రైతులకు సంబంధించిన యూరియా బస్తాలను, తదుపరి సీరియల్ నెంబర్ వారిగా ఉన్న రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రస్తుతము రైతులకు ఎటువంటి అసౌకర్యం కలిగించ కుండా రైతు భరోసా పోర్టల్ నుంచి డౌన్లోడ్ చేసిన రైతుల జాబితాను రెవెన్యూ గ్రామాల వారిగా, సొసైటీ సెంటర్ల వారిగా, రెవిన్యూ గ్రామంలో పట్టాదార్ పాస్ బుక్ మొదటి సీరియల్ నెంబర్ నుండి చివరి సీరియల్ నెంబర్ వరకు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.విడతలవారిగా కేసముద్రం మండలానికి యూరియా వస్తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. యూరియా పంపిణీకి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఎరువుల సెంటర్ కు టీములను ఏర్పాటు చేసి రైతులకు యూరియా పంపిణీ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# నీటిశుద్ధి కారణ పథకం పై అవగాహన సదస్సు



**పాలకుర్తి సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం రాఘవపురం గ్రామంలో ఆదివారం బాలవికాస నీటి శుద్ధి కారణ పథకం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు కుల,మత,రాజకీయ లకు అతీతంగా గ్రామస్తులు గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి తెలిపారు. అదేవిదంగా గ్రామస్తుల సమక్షంలో, కమిటీ బాలవికాస నీటి ప్లాంట్ కోసం మహిళలను ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. అవగాహన కార్యక్రమం లో గ్రామస్తులు మరియు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బాలమోహన్ రెడ్డి, పీల్డ్ కోఆర్డినేటర్ గుడ్డే టి బాబు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిజెపి







**తరిగొప్పుల సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య** నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడమే మా ప్రధాన ఎజెండా అని మండల సంయోజిక్ దండ్యాల బిక్షపతి రెడ్డి అన్నారు ఆదివారం రోజున తరిగొప్పుల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ భారతదేశం మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే నరేంద్ర మోడీ నేతృత్వంలో సాధ్యమవుతుందని అందుకనే బిజెపిని గెలిపించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తరిగోప్పల మండల బిజెపి అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ రామ్ నర్సింహారెడ్డి శ్రీనివాస్ సతీష్ యాదవ్ రాజు యాదవ్ సంపత్ యాదవ్ అనిల్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన భాజపా జెండా ఎగురవేయాలి



**పాలకుర్తి సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో భాజపా గ్రామ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం గ్రామ అధ్యక్షులు ముస్కు ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల సంయోజక్ వడ్లకొండ రవి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో భాజపా జెండా ఎగురవేయాలని ,ఆ దిశగా ప్రతీ కార్యకర్త పని చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా వైపు చూస్తున్నారని ,ప్రజలని కమలం గుర్తుకు వోట్ వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది అని అవగాహన పర్చాలని అన్నారు,ఈ కార్యక్రమం ఎంపీటీసీ ప్రవాస్ యోజనలో భాగంగా జరిగింది అని దీనితో పాటు ఈరవెన్ను,గూడూరు,తిరుమలగిరి,పాలకుర్తి గ్రామాలలో చాయిపే చర్చా,దేవాలయ సందర్శన, మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్,జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల అధ్యక్షులు మారం రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు,పెనుగొండ సోమేశ్వార్,జిల్లా నాయకులు కసోజు సమ్మయ్య చారి,మండల ఉపాధ్యక్షులు కొడిశాల యాదగిరి,లకావత్ రవి,అమరేందర్, ఈర్ల రాజు, రాజు,శ్రీనివాస్,శంకర్,వినయ్,సతీష్, నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి

## - ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య):** వికలాంగుల హక్కుల సాధన కోసం నేడు నిర్వహించ తలపెట్టిన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై చేయూత ఫించన్ దారులు, వృద్ధులు, వికలాంగులు మనోవేదనకు గురవుతున్నారని, అధికారమే ధ్యేయంగా అలవి కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని అమలు చేయకుండా తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు. వెంటనే వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత, నేత, బీడీ కార్మికులకు వెంటనే పెన్షన్ లు పెంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పిలుపుమేరకు నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.




# స్థానిక ఎన్నికల్లో గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతాం

## - నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు

నడికుడ సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రజలకు వివరించి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు.నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి డా. మలహాల్ రావు అధ్యక్షతన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ,మండల సమన్వయ కమిటీ సభ్యులు పాడి కల్పనా -ప్రతాప్ రెడ్డి .పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని,మండల మహిళా అధ్యక్షురాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భోగం కమల,మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,చాడ తిరుపతి రెడ్డి, పెద్దబోయిన రవీందర్ యాదవ్, గోల్కొండ సాధనందం పాల్గొన్నారు....పార్టీ కి అభివృద్ధి, సంక్షేమం రొండు కాళ్ళ లాంటివి కలిసి గట్టుగా పార్టీ బలోపేతం చేస్తూ ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ దేశం లో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అనుగుణంగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి అయినా అనతి కాలంలోనే మంచి పేరు సంపాదించుకోవడం వారి పనితనం కి నిదర్శనం అని అన్నారు,గ్రామ కమిటీ అధ్యక్షులకు మరియు బూత్ కమిటీ అధ్యక్షులకు ఒక ఇంచార్జి నీ నియమించడం జరిగింది, ఒక వార్డ్ వారిగా 60 మంది ఓటర్లకు ఒక ఇంచార్జి చొప్పున పెట్టడం జరిగింది, ఈ సమాచారన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి ఇవ్వడం జరిగినట్లు మండల సమన్వయ కమిటీ సభ్యులు తీర్మానించారు.



# వీరభద్రుడికి ద్వార బంధనం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య):** ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించిన నేపథ్యంలో భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి మహా నివేదన జరిపి అర్చకులు ద్వార బంధన చేశారు. మహా సంప్రోక్షణ ఆనంతరం, స్వామివారికి అభిషేకాలు, అలంకరణ నిర్వహించి తిరిగి సోమవారం ఉదయం 9 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.కిషన్ రావు తెలిపారు.

# పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయం మూసివేత



**పాలకుర్తి సెప్టెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మూసివేసి (ద్వారబంధనం చేసి) తిరిగి సెప్టెంబర్ 8న సోమవారం రోజున సంప్రోక్షణాది పూజ కార్యక్రమాల అనంతరం ఉదయం 07.30 గంటలకు భక్తులకు అర్జిత సేవలు,దర్శనానికి అనుమతించడం జరుగుతుందని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున భక్తులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.

# మృతుల కుటుంబాలకు బారాస నాయకుల పరామర్శ



నడి కూడ సెప్టెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య చౌటుపర్తి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు వేల్పుల రమేష్ కుమార్తె శృతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీ బోయినిపల్లి వినోదకుమార్ గారు, బారస రాష్ట నాయకులు సహోదరరెడ్డి , మేడిపల్లి శోభన్ మాదారం పిఏసియస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు ) ,మాజీ ఎంపీపీ మచ్చ రవీందర్ సమన్వయ కమిటీ సభ్యులు నాగిరెడ్డి గా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.